క్లుప్తంగా

ఘనంగా పాఠశాల స్నాతకోత్సవం



స్నాతకోత్సవంలో పాల్గొన్న ఇన్‌కం ట్యాక్స్‌ అధికారి మాధుర్య, అధ్యాపకులు, చిన్నారులు

కూకట్‌పల్లి: హైదర్‌నగర్‌ రవీంద్రభారతి పాఠశాలలో స్నాతకోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌కం ట్యాక్స్‌ ఆఫీసర్‌ మాధుర్య హాజరై చిన్నారులకు యూకేజీ పట్టాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, డీన్‌ శిరీష, డివిజన్‌ ఇన్‌చార్జి హాఫీజ్‌, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డ్రైవర్‌ కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న యూనియన్‌ నాయకులు

ఓల్డ్‌ బోయిన్‌పల్లి: స్కూల్‌, క్యాబ్‌ డ్రైవర్స్‌ యూనియన్‌ సభ్యుడు మృతి చెందడంతో అతని కుటుంబానికి యూనియన్‌ సభ్యులతో పాటు కార్పొరేటర్‌ ముద్దం నర్సింహయాదవ్‌ ఆదివారం ఆర్థిక సహాయం అందించారు. ఓల్డ్‌ బోయిన్‌పల్లిలో నివాసం ఉండే మురళి డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతను మృతి చెందడంతో డ్రైవర్స్‌ యూనియన్‌ స్వామి కార్పొరేటర్‌ దృష్టికి తెచ్చారు. స్పందించిన కార్పొరేటర్‌ డ్రైవర్‌ మురళి భార్య మాలతీకి రూ. 10 వేలు, డ్రైవర్స్‌ యూనియన్‌ సభ్యులు రూ. 16 వేలు కలిపి రూ. 26 వేలను బీఆర్‌ఎస్‌ నాయకుడు మల్లేష్‌యాదవ్‌ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో డ్రైవర్స్‌ యూనియన్‌ నాయకులు రాజేష్‌, నాగరాజు, ప్రశాంత్‌, రాజేష్‌, నవీన్‌, రితీష్‌, విజయ్‌, రాజు పాల్గొన్నారు.

రామకోటి పుస్తకాల పంపిణీ



జగద్గిరిగుట్ట: మగ్దుంనగర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయంలో శివాజీ యూత్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో బచ్చు మౌనిక ఆంజనేయులు సహకారంతో రామకోటి పుస్తకాలను ఆదివారం ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన నాయకులు కొలుకుల జైహింద్‌, ఎస్‌ఐ శంకర్‌ హాజరయ్యారు. కార్యక్రమంలో యూత్‌ అసోసియేషన్‌ సభ్యులు శివకుమార్‌ గన్నారం, సతీష్‌ షిండే, ఆంజనేయులు గుప్తా, వీరేష్‌, శ్రీ సాయిలు, యశ్వంత్‌, రాజు పాల్గొన్నారు.

భార్యపై దాడి.. భర్త రిమాండ్‌

గచ్చిబౌలి: ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యపై విచక్షణా రహితంగా సిమెంట్‌ బ్రిక్‌తో దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గచ్చిబౌలి పోలీసులు తెలిపిన ప్రకారం.. వికారాబాద్‌ జిల్లా కోట్‌పల్లికి చెందిన మహ్మత్‌ బస్రత్‌(32) కోల్‌కత్తాకు చెందిన షబానా పర్వీన్‌(22)ను 2024 అక్టోబర్‌లో పెళ్లి చేసుకున్నాడు. హఫీజ్‌పేట్‌లోని ఆదిత్యనగర్‌లో నివాసం ఉంటున్నారు. బస్రత్‌ తల్లిదండ్రులతో పర్వీన్‌ తరచు గొడవ పడుతుండటంతో రెండు నెలల క్రితం వేరు కాపురం పెట్టాడు. కాగా పర్వీన్‌కు వాంతులవుతుండడంతో రాఘవేంద్ర కాలనీలోని సియాలైఫ్‌ హాస్పిటల్‌లో చేర్పించాడు. ఏప్రిల్‌1న రాత్రి 10 గంటలకు డిశ్చార్జి చేయగా బయటకు వచ్చి ఇద్దరు గొడవపడ్డారు. కోపంతో బస్రత్‌ తన్నడంతో షబానా పర్వీన్‌ కిందపడి పోయింది. అక్కడ ఉన్న రెండు సిమెంట్‌ బ్రిక్‌లతో దాదాపు 15 సార్లు తల, శరీరంపై మోదాడు. చనిపోయిందనుకొని అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితురాలిని నిమ్స్‌ ఆస్పత్రికి తరలించగా అక్కడి చికిత్స పొందుతోంది. వైద్యులు నిర్వహించిన పరీక్షలలో మూడు నెలల గర్భిణి అని తేలిందని, షబానా ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సర్టిఫికెట్‌లు అందజేత

మాదాపూర్‌: మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్‌ ఆర్ట్‌గ్యాలరీలో రెండురోజుల పాటు నిర్వహించిన కథక్‌ శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. పరిచయ్‌ ఆర్ట్స్‌ ఫౌండేషన్‌ అధ్వర్యంలో సాధన పేరిట నిర్వహించిన కథక్‌ శిక్షణ తరగతులను పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఐటీ చీఫ్‌ సెక్రటరీ జయేశ్‌రంజన్‌ సర్టిఫికెట్లను అందజేశారు.

సీతారాముల కల్యాణం..

తరలివచ్చిన భక్తజనం

- పూజల అనంతరం అన్నదానం
- పెద్ద ఎత్తున ర్యాలీలు
- మారుమోగిన జైశ్రీరామ్‌ నినాదం

కూకట్‌పల్లి రామాలయంలో పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు



భరత్‌నగర్‌ కాలనీలోని హరిహర క్షేత్రంలో ప్రత్యేక అలంకరణలో సీతారాములు



కూకట్‌పల్లి రామాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కూకట్‌పల్లి జోన్‌బృందం : నియోజకవర్గంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభంగా జరిగాయి. కల్యాణంలో భక్తజనం పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జైశ్రీరామ్‌ నినాదాలతో ఆలయాలు, వీధులు మారుమ్రోగాయి. ఎమ్మెల్యే కృష్ణారావు దంపతులు కూకట్‌పల్లి రామాలయంలో, పీఏసీ చైర్మన్‌ గాంధీ హైదర్‌నగర్‌ డివిజన్‌ పరిధిలోని సెవెన్‌హిల్స్‌ కాలనీలోని వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన సీతారాముల కల్యాణంలో పట్టువస్త్రాలు సమర్పించారు. అంజయ్యనగర్‌ నగర్‌లోని శ్రీ వీర అభయాంజనేయ స్వామి ఆలయంలో ఎంపీ ఈటల రాజేందర్‌, ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, కంటోన్మెంట్‌ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌, కార్పొరేటర్‌ ముద్దం నర్సింహ్మ యాదవ్‌ తదితరులు కల్యాణంలో పాల్గొన్నారు. విద్యుత్‌ దీపాలతో, రకరకాల పుష్పాలతో ఆలయాలను అలంకరించారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా మంచినీరు, మజ్జిగ, చలువ పందిళ్ల ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



మాధవినగర్‌ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో..



సెవెన్‌హిల్స్‌లో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్‌ గాంధీ, కార్పొరేటర్‌లు



సెవెన్‌హిల్స్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న భక్తులు



శ్రీ వీర అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎంపీ ఈటల రాజేందర్‌ నాయకులు



కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం



కల్యాణంలో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, నాయకులు



మైత్రీవనం కాలనీ అన్నదానంలో పాల్గొన్న భక్తులు



బాలాజీనగర్‌లోని సంజీవని హనుమాన్‌ దేవాలయంలో ..



ఆల్విన్‌కాలనీ శ్రీనల్లపోచమ్మ ఆలయంలో పాల్గొన్న భక్తులు



కూకట్‌పల్లి రామాలయంలో పల్లకీ సేవలో ఎమ్మెల్యే కృష్ణారావు దంపతులు



అంజయ్యనగర్‌ కమిటీ హాల్‌లో నిర్వహించిన కల్యాణంలో కార్పొరేటర్‌ నర్సింహయాదవ్‌



వివేకానందనగర్‌లో నిర్వహించిన కల్యాణంలో కార్పొరేటర్‌ మాధవరం రోజాదేవి



శ్రీవివేకానందనగర్‌లో కల్యాణంలో పాల్గొన్న భక్తులు



అవంతి నగర్‌తోటలో కల్యాణానికి సీతారాముల విగ్రహాలను తీసుకొస్తున్న భక్తులు



పాండురంగనగర్‌లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో..



భరత్‌నగర్‌లో జరిగిన కల్యాణంలో పాల్గొన్న భక్తులు



కూకట్‌పల్లి ఐడీఎల్‌ చెరువు రంగనాయక స్వామి ఆలయంలో పాల్గొన్న భక్తులు



భరత్‌నగర్‌లోని హరిహర క్షేత్రంలో ఆలయ కమిటీ చైర్మన్‌ నాగిరెడ్డి, తదితరులు

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న రవికుమార్‌ యాదవ్‌, బీజేపీ నాయకులు



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్‌ మహేందర్‌, ఎర్రస్వామి, శ్రీనివాస్‌చారి

మోతీనగర్‌: భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్నేహపురి కాలనీలో డివిజన్‌ అధ్యక్షులు ఎర్ర స్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌చారి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూసాపేట కార్పొరేటర్‌ కొడిచర్ల మహేందర్‌ హాజరై మాట్లాడారు. 1980 ఏప్రిల్‌ 6న బీజేపీ అవతరించిందని, నాడు శ్యామ్‌ముఖర్జీ, పండిట్‌దీన్‌ దయాల్‌ ఉపాధ్యాయ ఆశయాలతో పార్టీ నెలకొల్పబడిందన్నారు. కార్యక్రమంలో రవిగౌడ్‌, శ్రీకాంత్‌, ప్రవీణ్‌, ఐలయ్య, మల్లేష్‌గౌడ్‌, సతీష్‌చారి, బసవరాజు, నర్సింహులు, లింగ, హేమలత, కృష్ణ యాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వివేకానందనగర్‌లో....

అల్లాపూర్‌ డివిజన్‌ శ్రీ వివేకానందనగర్‌ పార్టీ జెండాను బీజేపీ జిల్లా సెక్రటరీ పులిగొల్ల శ్రీనివాస్‌ యాదవ్‌, అల్లాపూర్‌ డివిజన్‌ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌, ప్రధాన కార్యదర్శి అంకిత్‌సింగ్‌లు ఎగురవేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు శ్రీనివాస్‌, చింటూ పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో..

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌ కాలనీ డివిజన్‌లోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌యాదవ్‌ పార్టీ జెండాను ఆవిష్కరించారు. దేశభక్తిని పెంపొందించడం, జాతీయ వాదం, సమగ్ర మానవతావాదం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, గాంధేయవాదం వంటి సిద్ధాంతాలపై బీజేపీ ఆధారపడి పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్‌రావు, రామరాజు, కేశవులు, నర్సింగ్‌యాదవ్‌, నరసింహచారి, కుమార్‌యాదవ్‌, వెంకటస్వామిరెడ్డి, రమేష్‌, కమలాకర్‌రెడ్డి, బాలు యాదవ్‌, వంశీరెడ్డి, ఆంజనేయులు యాదవ్‌ పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరణలో శ్రీనివాస్‌యాదవ్‌, విజయ్‌కుమార్‌, అంకిత్‌సింగ్‌ తదితరులు

మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

జగద్గిరిగుట్ట: మహనీయులు మహాత్మా జ్యోతిబాపూలే, బాబా సాహెబ్‌ అంబేడ్కర్‌ల జయంతి కార్యక్రమాలను ఏప్రిల్‌ 11, 14 తేదీల్లో జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఘనంగా నిర్వహించాలని పలువురు నేతలు కోరారు. కేవలం విగ్రహాలకు దండలు మాత్రమే కాకుండా ప్రజలకు మహనీయుల చరిత్రను తెలియజేసేటట్టు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలన్నారు. డివిజన్‌ పరిధి శ్రీనివాస్‌ నగర్‌ ఈ సేవా కేంద్రం వద్ద బీసీ హక్కుల సాధన సమితి, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు ఆదివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు ప్రవీణ్‌, కృష్ణ, సదానంద్‌, ఉమా మహేష్‌, శ్రీనివాస్‌, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వెంకటేష్‌, బాబు, జంబు, హరినాథ్‌ పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

కుత్బుల్లాపూర్‌: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న రెండు చోట్ల పోలీసులు దాడులు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన పేట్‌బషీరాబాద్‌ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో జరిగింది. ఎస్‌ఐలు మహేశ్వర్‌ రెడ్డి, లావణ్య ఆధ్వర్యంలో గుండ్లపోచంపల్లిలో ఓ కిరాణా షాపు వద్ద మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని గుర్తించి అతని నుంచి 16 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని సీజ్‌ చేశారు. అదేవిధంగా సుభాష్‌ నగర్‌ సీఎంఆర్‌ స్కూల్‌ సమీపంలో అక్రమంగా మద్యంతో పాటు కల్లు అమ్ముతున్న వ్యక్తిని గుర్తించి 30 లీటర్ల కల్లు, 1.8 లీటర్ల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

డీసీఎం ఢీ : వలస కూలీ మృతి

కుత్బుల్లాపూర్‌: డీసీఎం ఢీకొట్టిన ఘటనలో ఓ కూలీ మృతి చెందిన ఈ ఘటన పేట్‌బషీరాబాద్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నాందేడ్‌ మండలం, కినాలా గ్రామానికి చెందిన షేక్‌ ఆయూబ్‌(35) గుండ్లపోచంపల్లిలో ఉంటూ కూలీగా పని చేస్తున్నాడు. శనివారం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో పనులు ముగించుకుని స్నేహితులైన రోహన్‌ గుప్తా, రవిగుప్తా, శివకాంత్‌లతో కలిసి ఇంటికి వెళ్తుండగా.. వెనుక నుంచి వేగంగా వచ్చిన డీసీఎం ఆయూబ్‌ను ఢీకొట్టింది. తలకు తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. అదే రోజు రాత్రి 12 గంటల ప్రాంతంలో మృతి చెందాడు. మిగతా వారు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీరామనవమి వేడుకలు విజయవంతం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి: శ్రీరామనవమి సందర్భంగా కూకట్‌పల్లిలో రామాలయం వద్ద జరిగిన శ్రీరామనవమి వేడుకలకు సంబంధించి వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దాదాపు 20 రోజుల నుంచి నవమి వేడుకలకు సంబంధించి అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆదివారం జరిగిన వేడుకల్లో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి విభాగంలో సహకరించిన అధికారులకు, సిబ్బందికి, అర్చకులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా శాంతి భద్రతల విషయంలో పోలీస్‌ శాఖ, ట్రాఫిక్‌ పోలీసులకు, జీహెచ్‌ఎంసీ, స్వచ్ఛందంగా వచ్చి సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకున్న వాలంటీర్లకు, ఆలయ అధికారులకు, సిబ్బందికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఎస్‌.మల్లారెడ్డి

దుండిగల్‌: భౌరంపేట ప్రభుత్వ పాఠశాలలో చదివే తాను ఈ స్థాయికి వచ్చానని బీజేపీ జిల్లా కన్వీనర్‌, పాఠశాల పూర్వ విద్యార్థి ఎస్‌.మల్లారెడ్డి అన్నారు. దుండిగల్‌ మున్సిపాలిటీ బౌరంపేటలోని ప్రభుత్వ పాఠశాల వార్షిక వేడుకలను శనివారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. బౌరంపేట సర్పంచ్‌గా ఎన్నికైన తర్వాత ఈ పాఠశాలను 10వ తరగతికి అప్‌గ్రేడ్‌ చేయించానన్నారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంరెడ్డి, నాయకులు జంగారెడ్డి, పీసరి కష్టారెడ్డి, గోనె మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను కట్టండహో..!

- ఈ నెల 30లోగా చెల్లించిన వారికి 5 శాతం డిస్కౌంట్‌
- శివారు పురపాలక సంఘాల్లో అవగాహనకు అధికారుల చర్యలు



సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్‌–మల్కాజిగిరి జిల్లాలోని మున్సిపాలిటీల్లో 2025–26 ఆర్థిక సంవత్సరానికిగాను ముందస్తుగా ఆస్తి పన్ను చెల్లించే వారికి 5 శాతం రాయితీని పురపాలక శాఖ ప్రకటించింది. జిల్లాలో నిజాంపేట, బోడుప్పల్‌, పీర్జాదిగూడ, పీర్జాదిగూడ, జవహర్‌నగర్‌ నగర పాలక సంస్థలతో పాటు మేడ్చల్‌, గుండ్లపోచంపల్లి, దుండిగల్‌, కొంపెల్లి, తూంకుంట, నాగారం, దమ్మాయిగూడ, ఘట్‌కేసర్‌, పోచారం మున్సిపాలిటీలు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఎలాంటి బకాయిలు లేని వారు ఈనెల 30లోగా పన్ను చెల్లిస్తేనే ఈ రాయితీ వర్తించనున్నది. పురపాలికల్లో ఈసారి బకాయిలు భారీగా వసూలు కావడంతో పెద్ద సంఖ్యలో ఇంటి యజమానులు రాయితీకి అర్హత పొందారు.

గత ఆర్థిక సంవత్సరంలో ..

గత ఆర్థిక సంవత్సరం (2024–25) మార్చి 31న ముగిసింది. వారం ముందు 90 శాతం వడ్డీ రాయితీ ఇవ్వడంతో బకాయిదారులు పన్ను చెల్లించేందుకు ముందుకొచ్చారు. పుర సిబ్బంది, ఉద్యోగులు పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంతో పన్నులు వసూళ్లు అయ్యాయి. జిల్లాలో నగర పాలక సంస్థలు, మున్సిపాలిటీల్లో రూ.198.45 కోట్లు వసూలు కావాల్సి ఉండగా, చివరి రోజు వరకు రూ.163.08 కోట్లు మాత్రమే వసూలు చేశారు.

5 శాతం రాయితీ

ఆస్తి పన్ను క్రమం తప్పకుండా చెల్లించే వారికి ఈ 5 శాతం రాయితీ ఎంతో ఊరటనిస్తోంది. ఈనెల1 నుంచి నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభమైంది. దీనికి సంబంధించిన ఆస్తిపన్ను మదింపు డిమాండ్‌ ఇంటి నంబర్లు వెబ్‌సైట్‌లో వచ్చేస్తోంది. అలాగే, మెయిల్‌, వాట్సాప్‌ మేసేజ్‌ల ద్వారా కూడా ఆస్తి పన్ను వివరాలను ఆయా పురపాలక సంఘాలు ఇంటి యజమానులకు పంపిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి అంటే.. మార్చి 2026 వరకు పన్ను మొత్తం చెల్లిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు. బకాయిలు ఉన్నాయని పురపాలక శాఖ అధికారులు కూడా బలవంతం చేయరు. పురపాలక సంఘాల పరిధిలో ముందస్తుగా ఆస్తి పన్ను చెల్లించే వారి సంఖ్య కూడా పెరుగుతోంది. ఒక్కసారి పన్ను చెల్లిస్తే వచ్చే ఏడాది వరకు పన్ను చెల్లించాలనే ఆందోళన కూడా ఉండదు. ఆ తర్వాత చెల్లించే వారికి మాత్రం పన్ను మొత్తంలో ప్రతి నెలా 2 శాతం వడ్డీ భారం పడనున్నది.